
# అనురాగ 'సుధ'

మోహన్‌రెడ్డి



సమయం రాత్రి ఏడున్నర గంటలు.

స్కూటర్ శబ్దానికి మెట్ల మీద కూర్చున్న ముగ్గురూ లేచి నిలబడ్డారు.

స్కూటర్ లాక్ చేసి గేటు వేసి మెట్లు ఎక్కుతున్నాడు శ్రీరామ్.

''బాబూ శ్రీరామ్'' సంతోషంగా పలకరించాడు జగన్నాథరావు.

''బావా! నువ్వు స్టేషన్‌కు వస్తావని చాలా సేపు ఎదురుచూశాము. నువ్వు ఎంతసేపటికీ రాకపోయేటప్పటికి మేమే ఇంటికి వచ్చాము. గంట నుండి నీ కోసం ఎదురు చూస్తూ ఇక్కడే కూర్చున్నాము'' సుధ మాటలకు అడ్డు పడింది రుక్మిణి.

''ఆఫీస్‌లో పని ఒత్తిడి వల్ల మీరు స్టేషన్‌కు రాలేదనుకున్నాము బాబూ''

వారి మాటలకు జవాబు చెప్పకుండా తలుపు తీసి లైటు వేశాడు శ్రీరామ్.

అప్పటివరకు సుధ ఒడిలో నిద్రపోయిన ఏడు నెలల వయసున్న పాప కళ్ళు తెరిచింది.

తండ్రిని చూసి సంతోషంగా చేతులు చాచింది ఎత్తుకోమన్నట్లుగా.

''స్వీటీ! నా బంగారు తల్లీ!'' పాపను ఎత్తుకుని ఆనందంగా ముద్దుపెట్టుకున్నాడు శ్రీరామ్.

ఆ దృశ్యాన్ని చూసిన జగన్నాథరావుకు, రుక్మిణికి కళ్ళు చెమర్చాయి.

సూట్‌కేస్, బ్యాగ్‌లు లోపలికి తీసుకువచ్చి ఒక పక్కగా పెట్టింది సుధ.

శ్రీరామ్‌కు దగ్గరగా వచ్చి నిలబడిందామె.

''స్వీటీకి స్నానం చేయిస్తాను'' అతని చేతుల్లో నుండి పాపను తీసుకుంది.

వంట ప్రయత్నంలో పడింది రుక్మిణి.

తొమ్మిది గంటలకు అందరూ భోజనాలు చేశారు.

మంచం మీద పడుకుని పాపను పక్కన కూర్చోబెట్టుకున్నాడు శ్రీరామ్. తండ్రితో ఆడుకుంటోంది స్వీటీ.

''పాప మా దగ్గర పడుకుంటుంది ఇలా ఇవ్వండి'' గదిలోకి వచ్చి మనవరాలిని ఎత్తుకోబోయింది రుక్మిణి.

ఆమెను వారించాడు శ్రీరామ్.

''ఫర్వాలేదు ఇక్కడ పడుకుంటుంది. ప్రయాణంలో మీరు అలసిపోయి ఉంటారు. వెళ్లి పడుకోండి'' అన్నాడు.

మారు మాట్లాడలేక వెనుదిరిగింది.

సుధ జడలో పూలు తురిమి మంచినీళ్ళు, పాలగ్లాసు అందించింది రుక్మిణి.

''బావ దగ్గరకు వెళ్ళమ్మా'' అంది.

అలికిడికి తల తిప్పి చూశాడు పాపను నిద్రబుచ్చుతున్న శ్రీరామ్.

పాలగ్లాసు టేబిల్ మీద పెడుతోంది సుధ.

ఆమె వెనుక వచ్చిన రుక్మిణి గది తలుపు దగ్గరగా వేసి వెళ్ళింది.

అతని ముఖం చిన్నబోయింది. గోడకు ఉన్న ఫొటోవైపు చూశాడు అప్రయత్నంగా.

సుధ కూడా అటువైపు చూసింది.

పెళ్ళయిన కొత్తలో అతను, మాధవి కలిసి తీయించుకున్న ఫొటో అది. సుధ అక్క ఆమె.

బాధగా శ్రీరామ్ వైపు చూసింది సుధ. నిశ్శబ్దంగా కూర్చున్నాడతను.

కొద్దిసేపు మౌనంగా అలాగే నిలబడింది.

మంచం దగ్గరకు వచ్చి నిద్ర

A

అడల్ట్స్ ఓన్లీ కథ!

పోతున్న స్వీటీకి దుప్పటి కప్పింది.

ట్యూబ్‌లైట్ తీసి బెడ్‌లైట్ వేసింది.

''పడుకో బావా!'' దుప్పటి కింద వేసుకుని పడుకుంది.

బెడ్‌లైట్ వెలుతురులో ఫొటోలోని మాధవిని తదేకంగా చూస్తున్నాడతను.

ఐదేళ్ళ క్రితం మాధవికి, శ్రీరామ్‌కు పెళ్ళయింది. అనుకూలమైన దాంపత్యం వారిది. ఒకరంటే ఒకరికి ప్రాణం. నాలుగేళ్ళ బాబును, నాలుగు నెలల వయసున్న పాపను తీసుకుని పుట్టింటికి సంతోషంగా బయల్దేరింది మాధవి.

ఆమె చెల్లాయి సుధను చూడడానికి మర్నాడు పెళ్ళివారు వస్తున్నారు. సుధకు పెళ్ళి ప్రయత్నాలు ఏమీ చేయకపోయినా ఆమెను బంధువుల ఇంట్లో చూసి ముచ్చటపడి మగ పెళ్ళివారే కబురు చేసి పెళ్ళి చూపులకు ఫార్మాలిటీగా వస్తున్నారు.

సుధ పెళ్ళి దాదాపుగా ఖాయమైనట్లే అని భర్తతో చెప్పి ఊరికి బయల్దేరిందామె. సెలవు దొరకనందున శ్రీరామ్ ఆగిపోయాడు.

ఊహించని విధంగా అతని జీవితం తలక్రిందులైంది.

చెల్లాయి పెళ్ళి చూపులకని ఆనందంగా తల్లిదండ్రుల వద్దకు బయల్దేరిన మాధవి రైలు ప్రమాదంలో మరణించింది. నాలుగేళ్ళ బాబు కూడా నిద్రలోనే తుది శ్వాస విడిచాడు.

విచిత్రంగా నాలుగు నెలల వయసున్న పాప స్వీటీ మాత్రం సురక్షితంగా బయటపడింది.

ఆ షాక్ నుండి కొద్దిగా కోలుకున్న తర్వాత సుధను పెళ్ళి చేసుకోడానికి అతన్ని ఒప్పించే ప్రయత్నం చేశారు తల్లిదండ్రులు, అత్తమామలు.

''మాధవిని మరిచిపోలేకపోతున్నాను. మళ్ళీ పెళ్ళి చేసుకునే ఆలోచన లేదు'' వారి ప్రతిపాదనను తిరస్కరించాడతను.

శ్రీరామ్ తల్లి కళ్ళనీళ్ళు పెట్టుకుంది. స్వీటీని తెచ్చి అతని చేతుల్లో పెట్టింది.

''ఈ పసిపిల్ల కోసమైనా నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకోవాలిరా! సుధ అయితే పాపను ప్రేమగా చూసుకుంటుందని మా ఆశ''

''సుధ పట్ల నాకు అలాంటి ఉద్దేశ్యం లేదు. తను చిన్నపిల్ల. ఆ మగపెళ్ళివారిని వెంటనే పెళ్ళి చూపులకు రమ్మని కబురు చేయండి. సుధకు ఆ సంబంధం ఖాయం చేయండి''

ఆమె భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించాడు.

పెద్దవాళ్ళు అతని మాటలు వినిపించుకోలేదు.

నలుగురూ కలిసి ఒత్తిడి తెచ్చి శ్రీరామ్ చేత బలవంతంగా ఊ అనిపించారు.

సుధ అతనితో పెళ్ళికి ఇష్టపడిందన్న మామగారి మాటలకు అపనమ్మకంగా చూశాడు.

అతని ప్రమేయం లేకుండానే పెళ్ళి ఏర్పాట్లు జరిగిపోయాయి.

తాను అమితంగా ప్రేమించిన భార్య పోయాక మళ్ళీ పెళ్ళి అలంకరణ చేసుకోవడం అతనికి బాధగా, ఇబ్బందిగా ఉంది.

ఉదయం పెళ్ళి జరిగింది. ఆఫీసులో ఇన్‌స్పెక్షన్ జరుగుతుందన్న సాకుతో ఆరోజు సాయంత్రమే బయల్దేరి వచ్చేశాడు అక్కడి నుండి.

పెళ్ళయిన నాలుగు రోజులకే అత్తమామలు సుధను, పాపను తీసుకువస్తారని అతను ఊహించలేదు.

ఉదయం మామగారు ఫోన్ చేసి తమ రాక గురించి చెప్పినా కూడా విని ఊరుకున్నాడు కానీ రైల్వే స్టేషన్‌కు వెళ్ళి వారిని తీసుకురావడానికి మనస్కరించలేదు.

పాప వచ్చినందుకు సంతోషంగా అనిపించినా, సుధ కూడా రావడం శ్రీరామ్‌కు ఇబ్బందికరంగా ఉంది.

తనకు దూరమైన భార్య మాధవి, ముద్దుల మూటగట్టే ప్రశాంత్ గుర్తుకొస్తున్నారు. నిశ్శబ్దంగా ఏడుస్తోన్న అతని కళ్ళలో నుండి నీరు కారి దిండులోకి ఇంకిపోతోంది.

మర్నాడు రుక్మిణి, జగన్నాథ రావు ఊరికి తిరిగి వెళ్ళారు.

''పాప జాగ్రత్త తల్లీ'' సుధకు జాగ్రత్తలు చెప్పింది రుక్మిణి.

అక్కను, బాబును తలుచుకుంటే సుధకు ఆవేదనగా ఉంది.

అక్క పెళ్ళయిన ఈ ఐదు సంవత్సరాల్లోను తాను ఎన్నోసార్లు ఇక్కడికి వచ్చింది. కాలేజీకి నాలుగు రోజులు సెలవులు వస్తే చాలు అక్క దగ్గరకు వచ్చేది. అక్క మాధవితోను, పిల్లలతోను ఆమెకున్న అనుబంధం అలాంటిది. బావ కూడా తనను ఎంతో ఆదరంగా చూసేవాడు.

కానీ ఇప్పుడు అతనిలో ఎంతో మార్పు వచ్చింది.

మాధవి మరణం తర్వాత శ్రీరామ్ చాలా స్తబ్దంగా మారిపోయాడు. అతనిలో చలాకీతనం, ముఖంలో నవ్వు మాయమయ్యాయి. పాప దగ్గర ఉన్నప్పుడు అతని ముఖంలో సంతోషం కనిపించినా, సుధను చూస్తే అతని వదనంలో బాధ కొట్టొచ్చినట్టు గోచరించేది.

మాధవిని మరిచిపోలేక, సుధకు చేరువ కాలేక మానసికంగా కృంగిపోతున్నాడు.

వారిరువురి మధ్య వారధి స్వీటీ. అంతకు మించి ఏ అనుబంధం లేదు. అవసరమైనప్పుడు పొడి పొడిగా ఒకటి రెండు మాటలు సుధతో మాట్లాడతాడు.

అంతే.

మాధవి అంటే అతనికి పిచ్చి ప్రేమ అని సుధకు తెలుసు.

## ప్రియాంక తెలివి

ప్రియాంకాచోప్రా ఈమధ్య చాలా గ్లామరస్‌గా కన్పిస్తోంది. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్‌లు ఎక్కువైపోయాయంటూ అంతా ఆందోళన పడుతున్న ప్రస్తుత తరుణంలో ప్రియాంకాని ఆ సంగతి అడిగితే 'నేనేమీ ఎక్స్‌పోజింగ్‌ని సమర్ధించడం లేదు. అలాగని కమర్షియల్‌గా సినిమా హిట్ కావాలంటే అవి తప్పనసరి' అంటూ డొంకతిరుగుడు సమాధానం చెబుతోంది. సంజయ్‌దత్, డినోమోరియా, సంజయ్‌సూరిలతో కలిసి ఆమె 'ప్లాన్'లో నటిస్తూ బిజీగా ఉంది. అర్ధనగ్న దుస్తులతో పార్టీలకి హాజరయ్యే ప్రియాంకా ఇలాంటి సమాధానాలు చెప్పడంలో బాగా ఆరితేరిపోయింది.



అక్కను, బాబును తలుచుకుని బావ అనుక్షణం బాధపడుతున్నాడని కూడా ఆమెకు తెలుసు. కానీ అతన్ని ఎలా ఊరడించాలో ఆమెకు తెలియడం లేదు.

రెండు నెలలు గడిచాయి.

శ్రీరామ్ తల్లిదండ్రులు ఊరు నుండి వచ్చారు. ఒక్కరోజుతోనే వారికి పరిస్థితి అర్థమైంది.

మర్నాడు సాయంత్రం డాబా మీద పాపతో ఆడుకుంటున్న శ్రీరామ్ వద్దకు వచ్చాడు తండ్రి.

''ఈ రాత్రికి మేము బయల్దేరతాముగా!''

''నాలుగు రోజులు ఉండండి నాన్నా!''

''ఊహు! వెళ్ళాలి. ఊళ్ళో పొలం పనులు చాలా ఉన్నాయి. పాపను చూడాలినిపించి వెంటనే బయల్దేరి వచ్చాము''

అతని తల్లి వచ్చి పాపను కిందికి తీసుకు వెళ్ళింది.

కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉన్న తర్వాత శ్రీరామ్ తండ్రి అడిగాడు- ''సుధ అంటే నీకు ఇష్టం లేదా?''

తలతిప్పి తండ్రి వైపు చూశాడు.

''అలా ఎందుకనుకుంటున్నారు నాన్నా?''

''నువ్వు ఆ అమ్మాయితో ఎలా ప్రవర్తిస్తున్నావో మాకు అర్థమైంది. బిడ్డల తండ్రివైన నీకు భార్యతో ఎలా మెలగాలో నేనెలా చెప్పగలను?''

శ్రీరామ్ కళ్ళు బాధతో రెపరెపలాడాయి.

''ఐదు సంవత్సరాల క్రితం నాకు, మాధవికి పెళ్ళి జరిటేటప్పటికి సుధకు 15 యేళ్ళ వయసు. నా దృష్టిలో తను పసిపిల్ల లాంటిది. సుధను నా బిడ్డలతో సమానంగా భావించాను. కానీ మరో విధంగా ఎన్నడూ అనుకోలేదు. సుధ బంగారు బొమ్మ. నాతో జరిగిన ఈ పెళ్ళి వల్ల తన జీవితం బలైందన్న గిల్టీ ఫీలింగ్ నన్ను వెంటాడుతోంది. పెళ్ళి మీద తనకు ఎన్నో ఆశలు ఉండవచ్చు. రెండో పెళ్ళివాడినైన నన్ను చేసుకోవడం వల్ల సుధ సుఖపడుతుందని నేనెలా అనుకోగలను?'' తండ్రితో తన మనసులోని బాధ చెప్పుకున్నాడు.

కొడుకు వైపు తదేకంగా చూశాడాయన.

మరదళ్ళను ఆశగా చూసే బావలు ఎంతో మంది ఉన్నారు ఈ లోకంలో. మరదలు ఒంటరిగా కనిపిస్తే చాలు వయసు తేడా పట్టించుకోకుండా సరసాలాడడానికి ఆరాటపడే మగవాళ్ళు ఉన్నారు.

కానీ ఊహించని పరిస్థితుల్లో భార్యను పోగొట్టుకుని, ఆమె చెల్లెల్ని వివాహమాడిన తన కొడుకుకు ఇప్పుడు ఏ విధంగా నచ్చజెప్పాలో ఆలోచించుకుంటూ కొద్దిసేపు మౌనంగా ఉండిపోయాడు.

శ్రీరామ్‌కు ఏమంత వయసుందని సుధ విషయంలో అంత పెద్దరికంగా మాట్లాడుతున్నాడు? మనసులో అనుకున్నాడు తండ్రి. వారి వయసును లెక్కించుకున్నాడాయన. శ్రీరామ్‌కు, సుధకు కేవలం ఎనిమిదేళ్ళ తేడా. అంతేగదా అనుకున్నాడు.

28 యేళ్ళ వయసున్న కొడుకుతో స్నేహపూర్వకంగా మాట్లాడాడు.

''నీకు మాధవికి పెళ్ళయినప్పుడు సుధ వయసు 15 ఏళ్ళు. నిజమే.

నువ్వు ఆ అమ్మాయిని నీ బిడ్డలతో సమానంగా భావించావు కానీ మరో విధమైన ఆలోచన నీ మనసులో అప్పుడు లేదు.

కానీ ఇప్పుడు సుధ నీ భార్య.

తన పెళ్ళి చూపులకు సంతోషంగా వస్తున్న మాధవి, బాబు ప్రమాదంలో మరణించడంతో అందరికంటే సుధ ఎక్కువగా బాధపడింది. ఆ రోజు తన పెళ్ళి చూపులు ఏర్పాటు చేయకపోయినట్లయితే మాధవి ప్రమాదానికి గురై ఉండేది కాదని ఆమె కుమిలిపోతోంది.


తనకు ఇక ఏ పెళ్ళి చూపులు వద్దని, బావనే చేసుకుంటానని పట్టుబట్టటం వల్ల మేమందరం కలిసి నిన్ను ఈ పెళ్ళికి ఒప్పించాము.

నువ్వు మాధవిని ఎంతగానో ఆరాధించావు, అభిమానించావు. బాగానే ఉంది.

ఇప్పుడు కోరి నిన్ను చేసుకున్న సుధను బాధపెట్టడం మంచిది కాదు బాబూ!

మీ ఇద్దరూ సంతోషంగా ఉండాలని, పాప మీ ఇద్దరి ప్రేమాభిమానాలు సంపూర్ణంగా పొందాలని మీ పెళ్ళి జరిపించాము కానీ నిన్ను బాధపెట్టడానికి కాదు ఈ పెళ్ళి చేసింది. మా ఆశలను మీరు వమ్ము చేయకూడదు'' శ్రీరామ్‌ను ఒంటరిగా వదిలేసి కిందికి వెళ్ళాడాయన.

తండ్రి మాటలను మననం చేసుకుంటూ చాలాసేపు అలాగే కూర్చుండిపో



## మాతృప్రేమ

సృష్టిలో తల్లి ప్రేమకన్నా మధురమైనది, అద్భుతమైనది ఏదీ ఉండదు. అందుకే ప్రతి స్త్రీ మాతృమూర్తి కావాలని కోరుకుంటుంది. మాతృత్వంలోనే స్త్రీకి పరిపూర్ణత్వం వస్తుందంటారు. 'గత అయిదారునెలలుగా నా జీవితమే మారిపోయింది. నేనో కొత్త ప్రపంచంలో ఉన్న ఫీలింగ్ కలుగుతోంది. నా కొడుకు అర్హాన్‌తో నా అనుబంధం ఇప్పుడిప్పుడే బలపడుతోంది' అంటోంది మలైకా. కాంటేలో చేసిన డ్యాన్స్ నాకెంతో ఆనందాన్నిచ్చింది అని చెబుతున్న మలైకా కొన్నాళ్లపాటు ఈ మాతృత్వపు మధురిమని అనుభవిస్తూ రొటీన్ లైఫ్ నించి రిలీఫ్ పొందాలనుకుంటున్నట్టు చెబుతోంది.

యాడు శ్రీరామ్.

మర్నాడు ఉదయం ఏడు గంటలకు-

ఫోన్ రింగవుతుంటే రిసీవ్ చేసుకుని మాట్లా డింది సుధ. ఆమె కళ్ళలో మెరుపు. పాప బుగ్గలపై ముద్దుల వర్షం కురిపిస్తూ పేపర్ చదువుకుంటున్న శ్రీరామ్ దగ్గరకు వచ్చింది.

''బావా! నేను బి.ఎస్సీ ఫస్ట్‌క్లాస్‌లో పాస య్యాను. నాన్న ఇప్పుడే ఫోన్ చేసి చెప్పారు'' సంతోషంగా అతని చేయి పట్టుకుని ఊపేసింది.

''కంగ్రాట్స్'' ఆనందంగా చూశాడు ఆమె వైపు.

రాత్రి అతని భోజనమయ్యాక వంటగది సర్ది వచ్చి హాల్‌లో కింద చాప వేసుకుంది.

పాపాయి నిద్రపోతోంది.

టీవీలో న్యూస్ చూస్తున్న శ్రీరామ్ లేచి ఆమె దగ్గరకు వచ్చాడు.

''ఈ చీర కట్టుకో సుధా'' ఆమె చేతికి చీర, పూలమాల అందించాడు.

సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి వస్తూ చీర, పూలు తీసుకున్నాడు. వచ్చిన వెంటనే ఆమెకు ఇవ్వడానికి కొంచెం మొహమాటం అని పించి ఇవ్వలేదతను.

శ్రీరామ్ అవి ఎందుకు ఇచ్చాడో ఆమెకు అర్థ మైంది. తెల్లని చీర మీద చిన్న ప్రింట్ బావుంది. తల వంచుకుని అలాగే నిలబడింది.

ఆశాభంగంతో చూశాడు.

సుధ తలెత్తింది. ''వారం రోజులపాటు బాబా చరిత్ర పారాయణ చేస్తానని మొక్కుకున్నాను. మొన్న పాపకు జ్వరం వచ్చినప్పుడు చాలా భయం అనిపించింది.

త్వరగా జ్వరం తగ్గాలని వేడుకున్నాను.

బాబా దయవల్ల స్వీటీ వెంటనే కోలుకుంది. నిన్న పూజ ప్రారంభించాను. పారాయణ పూర్త య్యాక ఈ చీర కట్టుకుంటాను'' అతను నొచ్చు కోకుండా సున్నితంగా చెప్పింది.

నవ్వాడు సరేనంటూ.

కాలింగ్ బెల్ మోగింది.

అతని చూపు ఆమె భుజంపై పడింది. ఒక్క క్షణం తటపటాయిం చాడు.

''బ్లౌజ్ సరి చేసుకో'' నెమ్మదిగా చెప్పాడు.

గాభరాగా భుజం మీద బయటికి కనిపిస్తున్న బ్రా బెల్ట్ సరిచేసుకుంది. సిగ్గుగా అనిపించిందామెకు.

తలుపు తీశాడు శ్రీరామ్.

ఎదురింటి వాళ్ళు పెళ్ళికి పిలవడా నికి వచ్చారు.

అతని చేతికి శుభలేఖ ఇచ్చి సుధకు బొట్టు పెట్టి తప్పకుండా పెళ్ళికి రమ్మని చెప్పి వెళ్ళారు.

కొద్దిసేపయ్యాక టీవీ ఆఫ్ చేసి బెడ్‌రూమ్‌లోకి నడిచాడు.

నియమంగా పారాయణ పూర్తి చేసింది సుధ.

ఆరోజు ఆఫీసు నుండి వస్తూనే గమనించాడు తను.

గతవారం తాను తెచ్చిన చీర కట్టుకుంది. తలలో పెట్టుకున్న మల్లెలు సువాసన వెదజల్లుతు న్నాయి.

అతను గమనించడం చూసి సిగ్గుగా నవ్వి కిచెన్ లోకి వెళ్ళింది.

స్వీటీ నిద్రపోయాక మంచం మీద అతని పక్కన కూర్చుంది చనువుగా.

ఆమె ఒడిలో తల పెట్టుకుని పడుకున్నాడు.

మండుటెండలో చాలా దూరం నడిచి చెట్టు నీడకు చేరి సేద తీరినట్లు హాయిగా అనిపించింది శ్రీరామ్‌కు.

ఆ నిశ్శబ్దం చాలా బావుందతనికి.

''సుధా!''

''ఊ''

''నేను సెకండ్ హేండ్ మొగుడ్ని అనే ఫీలింగ్ నీకు లేదా? నిజం చెప్పు. నీకు నేను తగిన భర్తను కాదు కదూ!''

అతని పెదవులకు సున్నితంగా చేతిని అడ్డుపె ట్టింది అలా మాట్లాడవద్దు అన్నట్లుగా.

శ్రీరామ్ చెంపల మీద, ఛాతీమీద ముద్దుపె ట్టుకుంది బిడియాన్ని విడనాడి.

అత్తమామలు ఊరికి వెళ్ళేముందు చెప్పిన మాటలు గుర్తుకు తెచ్చుకుంది.

''మాధవిని పోగొట్టుకున్న దిగులుతోపాటు ఈ పెళ్ళి వల్ల నీ జీవితం పాడైందన్న బాధ శ్రీరా మ్‌ను బాగా కలచివేస్తోంది.

మా అబ్బాయిని మళ్ళీ మునుపటి శ్రీరా మ్‌గా మార్చగల శక్తి నీకు మాత్రమే ఉంది.

నీలోని బిడియాన్ని తొలగించుకుని వాడికి దగ్గ రగా వెళ్ళు.

నీ సాన్నిధ్యంలో శ్రీరామ్ సంతోషంగా ఉండా లని మా కోరిక''

వారి హితబోధను గుర్తు తెచ్చుకుంటూ అతని నుదుటిపైన పెదవులతో చుంబించింది.

శ్రీరామ్ అరచేతిలో తన చేయి వేసింది మృదువుగా.

''ఇంకెప్పుడూ అలా అనవద్దు.

ఈ పెళ్ళి నా ఇష్టప్రకారమే జరిగింది.

అక్కను ఎంతగానో ప్రేమించిన నువ్వు తన స్థానంలో ఉన్న నన్ను కూడా అంతగా ఇష్టపడతా వన్న నమ్మకం నాకుంది. అందుకు కొంత ఓర్పు అవసరమని నాకు తెలుసు'' అతని జుట్టు సరి చేస్తూ అంది.

ఆమె మాటలు అతనికి ఊరట కలిగించాయి.

శ్రీరామ్ చేతులు ఆమెను ఇష్టంగా దగ్గరకు లాక్కున్నాయి.

భర్తలో చలాకీతనం, ఉత్సాహం నింపడానికి తగిన పునాది వేసుకుంటూ అతనికి సన్నిహితంగా జరిగిందామె.

అరమోడ్పు కన్నులతో, అద్భుతమైన ఆనం దంతో స్పర్శలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఒక రిలో ఒకరు నెమ్మదిగా కలిసిపోయారు.

ఎంతో సహజంగా జరిగిపోయిందది.

ఆ రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత అలసి పోయి నిద్రపోతున్న వారిరువురి ఒంటిపై అతని లుంగీ మాత్రమే ఆచ్ఛాదనగా ఉంది.

తెల్లవారు ఝామున నిద్రలేచి ఆమె వైపు చూసిన శ్రీరామ్ కళ్ళలో అల్లరి తొంగి చూసింది.

మంచం మీద ఒక పక్కగా పడి ఉన్న చీర తీసి ఆమెకు కప్పాడు.

ప్రేమగా సుధ ముంగురులు సరి చేసి మంచం మీద నుండి లేచాడు.

గత రాత్రి శారీరకంగా జరిగిన వారి కలయిక అతని మనసులో పేరుకుపోయిన ఒంటరితనాన్ని, నిరాసక్తతను దూరం చేసి కొత్త ఉత్సాహాన్ని నింపు తోంది.

★ ★ ★

భర్త ఎంతటి దుఃఖంలో ఉన్నప్ప టికీ అతనికి ఊరట కలిగించే శక్తి, స్వాంతన చేకూర్చగల యుక్తి భార్యకు ఉన్నాయి.

కష్టంలో ఉన్న మగవాడిని ఆనంద పారవశ్యంలో ముంచెత్తగల నేర్పు స్త్రీకి ఉంది.

యుగాలు మారినా, తరాలు మారినా స్త్రీలో నిగూఢమైన ఆ శక్తి ఎప్పటికీ పదిలంగా ఉంటుంది. అదే స్త్రీత్వంలోని గొప్పతనం.

☆

